ప్రజాశక్తి
ఆదివారం 14 సెప్టెంబర్ 2025



నూతన ఎస్‌పిగా 'అజిత వేజెండ్ల'

ప్రజాశక్తి-నెల్లూరు జిల్లా ఎస్‌పిగా పనిచేస్తున్న జి.కృష్ణకాంత్ బదిలీ అయ్యారు. నూతన ఎస్‌పిగా అజిత వేజెండ్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎకనామిక్స్ విభాగంలో పిహెచ్‌డి చేస్తూ సివిల్ పరీక్షలకు హాజరై ర్యాంకు సాధించి పోలీసు శాఖలో ఉద్యోగం సాధించింది. మధ్యప్రదేశ్ పోలీసు అకాడమీలో శిక్షణ పొంది అనంతరం గ్రేహౌండ్స్‌లో అసిస్టెంట్ కమాండర్‌గా విధులు నిర్వహించారు. తర్వాత కాలంలో అజిత తూర్పుగోదావరి, రంపచోడవరం, రాజమండ్రి, చిత్తూరు, పశ్చిమగోదావరి, విశాఖపట్టణం తదితర ప్రాంతాల్లో పనిచేశారు. అజిత భర్త రాహుల్‌దేవ్ సింగ్ సైతం ఐపిఎస్ హోదాలో పనిచేస్తున్నారు. జిల్లా ఎస్‌పిగా అజిత వేజెండ్ల బాధ్యతలు స్వీకరిస్తున్న నేపథ్యంలో ఆమె ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. నగరంలో పెట్రేగిపోతున్న రౌడీ గ్యాంగ్ చర్యలను కట్టడిచేయాల్సి ఉంది.

అజిత వేజెండ్ల

నన్ను ఎవరైనా నేరుగా కలవచ్చు..!

కలెక్టర్ హిమాన్షు శుక్లా -బాధ్యతల స్వీకరణ

కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న హిమాన్షు శుక్లా, పక్కన కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి - నెల్లూరుప్రతినిధి

నెల్లూరు జిల్లా నూతన కలెక్టర్‌గా హిమాన్షు శుక్లా శనివారం సాయంత్రం 6.30 గంటలకు కలెక్టరేట్‌లో బాధ్యతలు తీసుకున్నారు. ఆయన భార్య పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, కుమారుడు, కుమార్తెతో కలిసి వచ్చారు. ఆయనకు జిల్లా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ నుంచి తిక్కన భవన్ చేరుకున్న ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను 2013 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన వాడినని, నెల్లూరు జిల్లా గురించి చాలా విషయాలు తెలుసుకున్నానన్నారు. పొట్టి శ్రీరాములు పుట్టిన జిల్లాలో పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. ఆను విశాఖపట్నం అసిస్టెంట్ కలెక్టర్‌గా శిక్షణ తీసుకొని, తిరుపతి సబ్ కలెక్టర్, గుంటూరు, పశ్చిమ గోదావరి జెసిగా, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ కలెక్టర్‌గా, ప్రస్తుతం సమాచారాశాఖ డైరెక్టర్‌గా పనిచేస్తూ ఇక్కడకు రావడం జరిగిందన్నారు. ఒకప్పటి కలెక్టర్లు ఎస్ఆర్ శంకరన్, జనత్ హుస్సేన్, ముద్దాడ రవిచంద్ర వంటి ఎందరో ప్రముఖులు పనిచేసిన చోట తాను పని చేయడం అదృష్టమన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ప్రజలు, ఎవరైనా తన వద్ద అపాయింట్‌మెంట్ అవసరం లేదని, ఎక్కవ సమయం ఆఫీసులోనే ఉంటానని, ప్రజలు నేరుగా వచ్చి తనను కలవ వచ్చునన్నారు. సమస్య పరిష్కారం చేయగలిగింది చేస్తానని, లేదంటూ ఎందుకు చేయలేమో చెబుతానన్నారు.

15 న ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభ

మాట్లాడుతున్న దుగ్గిరాల అన్నపూర్ణమ్మ

ప్రజాశక్తి-నెల్లూరు స్థానిక జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 15వ తేదిన ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా 6వ మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ పిలుపు నిచ్చారు. శనివారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఈ మహాసభలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్‌లు ముఖ్యఅతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ మహాసభల్లో గడిచిన మూడేళ్ల కాలంలో ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమాలు, పోరాటాలు సాధించిన విజయాలపై చర్చలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఆశాలందరూ ఈ మహాసభలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.విజయలక్ష్మి, నాయకులు డి.స్వర్ణ, పి.కృష్ణమ్మ, ఈ.శిరీష, ఎస్.రేవతి ఉన్నారు.

బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో ఆస్తి పన్ను బకాయిదారులు, కొళాయి పన్ను, ట్రేడ్ లైసెన్సుల నుంచి నేషనల్ లోక్ అదాలత్ ద్వారా రూ.1,09,05,045 కోట్ల వసూలు చేసినట్లు డిప్యూటీ కమిషనర్ చెన్నుడు తెలిపారు. నెల్లూరు జిల్లా ప్రధాన న్యాయస్థానంలో శనివారం నిర్వహించిన నేషనల్ లోక్ అదాలత్ కోర్టు ప్రాంగణంలో నగరపాలక సంస్థ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పన్నుల వసూలు కేంద్రం ద్వారా పై మొత్తాన్ని వసూలు చేసినట్లు తెలిపారు

ఆత్మకూరు 'గురుకులం'లో విషజ్వరాలు

ఆస్పత్రిలో 13మంది విద్యార్థినులు - అప్రమత్తమైన వైద్యాధికారులు

ఆస్పత్రిలో వైద్య సేవలు పొందుతున్న విద్యార్థినులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :నెల్లూరు జిల్లా ఆత్మకూరు బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు విష జ్వరాలు ప్రబలాయి. ప్రభుత్వం, అధికారులు అప్రమత్తమయ్యారు. నెల్లూరు జిల్లాలో ఆత్మకూరు గురుకుల పాఠశాలలో సుమారు 434 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఇక్కడ విద్యార్థినులకు విష జ్వరాలు వచ్చి ఉన్నాయి. శనివారం ఉదయం విషయం తెలియడంతో స్థానిక ఎంఎల్ఎ, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారులను ఆదేశించడంతో హుటాహుటిన జెసి కార్తీక్, డిఎంఅండ్‌హెచ్ఒ సుజాతతోపాటు రెవెన్యూ ఆరోగ్యశాఖ అధికారులు చేరుకున్నారు. స్థానిక జిల్లా వైద్యశాలలో 13 మంది విద్యార్థినులతో చర్చించారు. అందరికీ పరీక్షలు నిర్వహించారు. డెంగీ, చికున్‌గున్యా, టైఫాయిడ్, మలేరియాతోపాటు అన్ని పరీక్షలు నిర్వహించినట్లు ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. ఇందులో ముగ్గురు విద్యార్థినులు మాత్రమే జ్వరంతో బాధపడుతున్నారని, అవి వైరల్ జ్వరాలుగా గుర్తించామన్నారు. విద్యార్థినుల ఆరోగ్యం బాగున్నా ఆసుపత్రిలోనే ఉండి చూసుకుంటున్నారు. విషయం తెలియడంతో పెద్ద ఎత్తున విద్యార్థినుల తల్లిదండ్రులు ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా బాలికల గురుకుల పాఠశాల వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థినులందరూ క్షేమంగా ఉన్నారని, వైద్యశాఖ అధికారి భాస్కర్ తెలిపారు.

విద్యార్థులను పరామర్శిస్తున్న జిల్లా వైద్యాధికారి సుజాత

'సీతారామ్ ఏచూరి' ఆశయ సాధనకు కృషి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు

సిపిఎం అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ వర్ధంతి సభకు సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమ దశ నుంచి సీతారాం ఏచూరి మార్క్సిస్టు సిద్ధాంతాన్ని అధ్యయనం చేయడంలో ఆచరించడంలో గొప్ప వ్యక్తిగా నిలిచారన్నారు. రెండుసార్లు పార్లమెంటు సభ్యులుగా ఎన్నికై అనేక ప్రజా సమస్యలను విధానాలపై స్పష్టమైన వైఖరిని తెలియజేయడంలో ఏచూరి తనదైన పాత్ర పోషించారన్నారు. అంతర్జాతీయంగా కార్మిక వర్గ రాజకీయాలను వివిధ దేశాలలో విస్తతంగా ప్రచారం చేయడంలో సీతారాం ఏచూరి ప్రత్యేక పాత్ర పోషించారని అన్నారు వారి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ మస్తాన్ బి, పి. సూర్యనారాయణ , నగర కమిటీ సభ్యులు,శాఖ కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏచూరి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

100 మందికి మించకుండా

సమావేశం నిర్వహించుకోవాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి -కందుకూరు

కందుకూరు నియోజకవర్గంలోని కరేడు గ్రామస్తులతో నేడు జరగిపే బోడే రామచంద్ర యాదవ్ సమావేశాన్ని హైకోర్టు ఆదేశాలమేరకు వందమందికి మించకుండా సమావేశం నిర్వహిం చుకోవాలని డిఎస్‌ఫి బాలసుబ్రమణ్యం తెలిపారు. శనివారం ఆయన ఇక్కడ మాట్లాడారు. ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం ఒకటిన్నర వరకు నిర్వహించుకోవాలని సూచించారు. బయట గ్రామస్తులు ఎవరికి సమావేశానికి అనుమతి లేదన్నారు. హైకోర్టు ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. కందుకూరు సీఐ షేక్ అన్వర్ భాష పాల్గొన్నారు

ఎస్ఎఫ్ఐ ఆందోళన

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవురోజుల్లో సైతం కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు తరగతులు నిర్వహించడం దారుణమని, ఈ సమాచారం తెలిసిన విద్యాశాఖ అధికారులు సైతం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం దుర్మార్గమని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వెన్ను నరేంద్ర అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ కళాశాల ఎదుట ఆందోళన నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వెన్ను.నరేంద్ర మాట్లాడుతూ నగర ప్రాంతంలో పలు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అక్రమంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా సెలవు దినాల్లో కళాశాలలో నిర్వహించడాన్ని ఎస్ఎఫ్ఐ ఖండిస్తుందన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న కళాశాలలో సీజ్ చేయాలని, కళాశాల యొక్క టైమింగ్స్ ఏవైతే ఉన్నాయో వీటికి సంబంధించి వెంటనే ఆర్ఐఒ ఒక స్టేట్మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి.విక్రం, జిల్లా కమిటీ సభ్యులు వంశీ, లోకేష్, విష్ణు, నాగేంద్ర, దివేష్, అమర్, సల్మాన్, బషీర్,ఆకాష్ ఉన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

చెక్కులు అందజేస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి

సిఎం సహాయ నిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి -కందుకూరు

అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులను భరించలేని పేద కుటుంబాలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. శనివారం కందుకూరులోని టిడిపి కార్యాలయంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు స్వయంగా 53 మంది లబ్ధిదారులకు రూ. 31 లక్షల విలువైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ, ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు చికిత్స చేయించుకునే పేదలకు సహాయం చేయాలనే దఢ సంకల్పంతో సిఎం చంద్రబాబునాయుడు నేతత్వంలోని కూటమి ప్రభుత్వం సాయం అందజేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇలాంటి సహాయం పేదలకు అందలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు, పూరిమెట్ల గురునాథం, కంద్రా మాల్యాద్రి, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, తల్లపనేని రవీంద్ర ఉన్నారు.

సేవారత్న పురస్కారాలు ప్రదానం

ప్రజాశక్తి - కందుకూరు

కందుకూరు పట్టణానికి చెందిన ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులుకు శనివారం చిలకలూరిపేటలోని మెడికల్ హాల్ లో జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజీ ఆధ్వర్యంలో ముఖ్య అతిథుల సమక్షంలో వారి చేతుల మీదుగా శ్రీసాయి ప్రజాసేవారత్న జాతీయ ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు కేశవ,శ్రీను మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి పురస్కారాలకు ఎంపికచేసిన పూసపాటి బాలాజీ కి కతజ్ఞతలు తెలిపారు

ఘనంగా కళ్యాణ మహోత్సవం

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

మండలంలోని వలేటివారిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీరాంనగర్ (వడ్డెపాలెం)లో శనివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామస్తుల ఆహ్వానం మేరకు కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఘన స్వాగతం పలికారు. ఆయన స్వామివార్ల కళ్యాణ వేడుకను భక్తిశ్రద్ధలతో తిలకించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు. మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, ఆంజనేయులు కాకుమాని హర్ష, గుత్తా మహేశ్వరరావు, వలేటి నరసింహం, శివ, సురేష్, మాధవరావు మధు సుబ్బారావు, కందుల వెంకటేశ్వర్లు, బండారు కొండయ్య, చల్లా లక్ష్మయ్య, కందుల రవీంద్ర, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, ఇర్ల మాల్యాద్రి ప్రసాదు రాంబాబు వెంకటరావు ఉన్నారు.

'బుర్రా' ఆరోపణలు అర్థరహితం

ఆయన సంస్కారవంతంగా మాట్లాడాలి -ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి -కందుకూరు

వైసిపి కందుకూరు ఇన్‌ఛార్జిమ్జ బుర్ర మధుసూదన్ యాదవ్ ఆరోపణలు అర్ధరహితం అని, ఆయన సంస్కారవంతంగా మాట్లాడితే బాగుంటుందని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు హితవు పలికారు. శనివారం ఉదయం ఆయన టిడిపి కార్యాల యంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అర్ధరహిత ఆరోపణలు చేయడం బుర్రాకు తగద న్నారు. బట్ట కాల్చి నెత్తిన వేసే చర్యలు మానుకోవాలని హితవు పలికారు. కనిగిరిలో ఆయన చేసిన నిర్వాకం గురించి చెప్పాలంటే తనకు సంస్కారం అడ్డువస్తుందన్నారు. నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిని యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక విమానాలలో ఆంధ్రప్రదేశ్ కు తరలించిన మంత్రి లోకేష్ చర్యలను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రశంసించారు. కందుకూరు నియోజ కవలిర్గంలో 15. నెలల కాలంలో 620. మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేయించామన్నారు.వైసిపి రైతు పోరుబాట పేరిట రైతులను వంచించడం సమంజసం కాదన్నారు. నాడు జగన్ వరి రైతులకు ఇవ్వాల్సిన 1600 కోట్లు ఎగనామం పెట్టారని ఆయన దుయ్యబట్టారు. యూరియా కొరత అనేది వైసిపి అబూత కల్పన న్నారు. నల్ల బర్లి పొగాకు రైతులను తమ ప్రభుత్వం సత్వరమే ఆదుకుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు పక్షపాతి అని కొనియాడారు. సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు కష్టారెడ్డి ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి

లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకుంటున్న దృశ్యం

95 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి -కందుకూరు

కందుకూరులో జరిగిన నేషనల్ జాతీయ లోక్ అదాలత్ లో 95 కేసులు పరిష్కారమయ్యాయి. లోక్ అదాలత్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో 7, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 7, అడిషనల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో 81, మొత్తం 95 సివిల్ మరియు క్రిమినల్ కేసులు కక్షిదారులు పరిష్కారం చేసుకున్నట్లు కందుకూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వలేటి శ్రీధర్ నాయుడు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి యం శోభ గారు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి వెంకటేశ్వరరావు లు మాట్లాడుతూ లోకాదలత్ రాజీ చేసుకోవడానికి కక్షిదారులకు ఒక సువర్ణ అవకాశమని తెలిపారు. ఈ లోకదాలత్ వలన కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి శ్రీధర్ నాయుడు, ఉపాధ్యక్షులు పవన్ కుమార్, అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ బెజవాడ కష్ణయ్య చౌదరి, న్యాయవాదులు, సాంబశివరావు, సిహెచ్ హరికష్ణ మస్తాన్ వలి, మామిళ్ళపల్లి మల్లికార్జున, శంషుద్దీన్, లక్ష్మీనారాయణ, బ్రహ్మయ్య, భాస్కర్, జి కోటేశ్వరరావు, మురళీధర్ మాధవరావు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

11వ డివిజన్‌లో

రేషన్ షాపు ఏర్పాటు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు

మంత్రి నారాయణ ప్రాతినిధ్యం వహిస్తున్న నగర నియోజకవర్గం 11వ డివిజన్లో రేషన్ షాపు లేకపోవడం దారుణమని, ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు ప్రతినెల నిత్యవసర సరుకులు కోసం మరో ప్రాంతానికి వెళ్లడం దారుణమని, వెంటనే ఈ ప్రాంతంలో రేషన్ షాపు ఏర్పాటు చేయాలని సిపిఎం శాఖ డిమాండ్ చేసింది. శనివారం 11వ డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ శాఖల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ 11వ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి ఎన్టీఆర్ నగర్ రాయపాలెం పల్లెపాలెం కొండారెడ్డి ప్రాంతాలు ఏర్పాటై 36 ఏళ్లు అవుతునా అక్కడివారికి ఇల్లా పట్టాలు లేవన్నారు. వెంటనే రిజిస్ట్రేషన్ పట్టాలు మంజూరు చేయాలి డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ నగర్ హైవే రోడ్డుపై అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలన్నారు. 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ ప్రాంతం పిల్లల చదువు కోసం మున్సిపల్ స్కూల్ ఒక్కటి ఏర్పాటు చేయాలన్నారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు పి.సూర్యనారాయణ,11వ డివిజన్ రెండు శాఖల కార్యదర్శులు ఆవుల. పెంచలయ్య,గోతం.మురళి, నాయకులు మాదాల శ్రీమ న్నారాయణ, టి. నారాయణ,శివకుమారి,ఆధిలక్ష్మి పసుపులేటి మల్లికార్జున్,కె.వి. సుబ్బా రావు, రామిశెట్టి శ్రీనివాసులు,బట్టేపాటి.వెంకటేశ్వర్లు రెడ్డి,కర్తం.బాబు రెడ్డి, కత్తి. చిన్న, పి.రవి,పి. సురేష్,కె.ఆనంద్,గువ్వల శ్రీనివాసులు, అన్నం.పెంచలయ్య,పిండికొట్టు శ్రీని వాసులు, నాగరాజు,పి.ప్రవీణ్,ఆటో యూనియన్ కార్మికులు రవీంద్ర సందీప్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు

'మాలకొండ' ఆదాయం రూ.9.35 లక్షలు

ప్రజాశక్తి -వలేటివారిపాలెం

మండలంలోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామికి శనివారం భక్తుల నుంచి రూ.9,35,692 ఆదాయ లభించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ ఎస్. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. అష్టోత్తరం టిక్కెట్ల ద్వారా రూ.5,950, కుం కుమార్చన ద్వారా రూ. 10,100, వివాహముల ద్వారా రూ.1,000, తలనీలాలు ద్వారా రూ. 40,500, వాహనపూజలు ద్వారా రూ.2,820, ప్రత్యేకదర్శనం ద్వారా రూ. 3,55,400, స్థలపురాణం పుస్తకాలు విక్రయం ద్వారా రూ.820, రూముల రూము అద్దెలు: ద్వారా రూ. 32,780, కవర్లు ద్వారా రూ.9 వేలు, లడ్డుప్రసాదం ద్వారా రూ. 2,18,160, అన్నదానం ద్వారా రూ.2,29,446, విరాళముల ద్వారా రూ.25,116 ఆదాయం లభించినట్లు ఆలయ డిప్యూటి కమీషనర్ చంద్రశేఖర్ తెలిపారు.

మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామిని శనివారం దేవాదాయశాఖ ఆర్‌జెసి ఆజాద్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు ఆలయ సకల మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. గర్భగుడిలో ప్రధాన ఉప అర్చకులు గౌరీశంకర్. విక్కిరాల లక్ష్మీనరసింహచార్యులు అష్టోత్తర ప్రత్యేక పూజలు చేశారు! అనంతరం స్వామివారి ప్రసాదం స్వీకరించారు. తదనంతరం అన్నదానం, లడ్డుప్రసాదం కౌంటర్, కేశఖండనశాల, క్యూలైన్లు, మరుగుదొడ్లు తదితర పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఆయన వెంట డిసీ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు

నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన హిమాన్షు శుక్లా ని శనివారం ఏపి ఎన్‌జిఓ సంఘం జిల్లా నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఏ పి ఎన్ జి జి ఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జే ఏ సి చైర్మన్ మన్నేపల్లి పెంచలరావు కార్యదర్శి గాదిరాజు రామకష్ణ ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్కాకుల పెంచలయ్య ఉపాధ్యక్షులు ఈదురు కరుణమ్మ,కష్ణంరాజు సంయుక్త కార్యదర్శి కష్ణకుమార్,మహిళా సంఘం చైర్పర్సన్ చిన్నమ్మ, నగర అధ్యక్షులు చిలకా రామకష్ణా రెడ్డి నగర ఉపాధ్యక్షులు లక్ష్మి,అన్నపూర్ణ ఉన్నారు.

నూతన కలెక్టర్‌ను సన్మానిస్తున్న ఎన్‌జిఒ సంఘం నేతలు

భూమన అభినయ్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఊటుకూరు నాగార్జున

అధినేత సూచనలతో పార్టీ బలోపేతానికి కృషి

వైసిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు 'ఊటుకూరు'

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :

వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి సూచనలతో పార్టీని బలోపేతం చేస్తామని నెల్లూరు సిటీ 13వ డివిజన్ కార్పొరేటర్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున పేర్కొన్నారు. శనివారం ఆయన వైసిపి రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్, తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ పార్టీలో యువజన విభాగం పాత్ర చాల కీలకమైందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికపుడు ప్రశ్నించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కూటమి మోసపూరిత హామీలు, ప్రభుత్వ వ్యతిరేక విధానాలను పెద్దఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. కష్ట సమయంలో పార్టీకి అండగా ఉన్న ప్రతి కార్యకర్తనూ పార్టీ గుర్తుపెట్టు కుంటుందన్నారు. రాష్ట్ర యూత్ సెక్రటరీ సునీల్ రెడ్డి, స్టేట్ బూత్ కమిటీ జాయింట్ సెక్రటేరి నరేష్ నాయుడు, కావలి యూత్ ప్రెసిడెంట్ చైతన్య, నగరి యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ ఉన్నారు.

వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ ప్రమీల

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని చెర్లోయడవల్లి గ్రామంలో డాక్టర్ ప్రమీల మాదమాల, మాజీ సర్పంచ్ కేత విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో 158 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశారు. ముఖ్యంగా బిపి, సుగర్ వ్యాధి గ్రస్తులకు మూడు నెలలకు సరిపడా మందులను ఇచ్చారు. కార్యక్రమంలో ఎఎన్ఎంలు రుక్సానాబేగం, రాజేశ్వరి, ఆశావర్కర్లు కాంతమ్మ, ఆదిలక్ష్మమ్మ, కామిరెడ్డి అశోక్, కోలా హజరత్, పెంచలయ్య అంబటి రాధాకృష్ణారెడ్డి సహాయ సహకారాలు అందించారు.

సింహాద్రి రావుకు సేవా పురస్కారం

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావుకు పల్నాడు జిల్లా చిలకలూరి పేటలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జయ సాయిట్రస్ట్ చైర్మన్ బాలాజీ చేతులమీదుగా ఉత్తమ జాతీయ ప్రజా సేవారత్న అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు మాట్లాడుతూ జాతీయస్థాయి పురస్కారం లభించినందుకు సంతోషంగా ఉందని, 2025 సెప్టెంబరు నాటికి 500వ అవార్డ్ అందుకున్నానని, తాను సేవ చేయడానికి వెన్నంటి ఉండి తనకు ప్రోత్సాహం ఇచ్చిన నా సతీమణి కట్టిపల్లి భవానికి ఈ 500వ అవార్డ్ అంకిత మిస్తున్నానన్నారు. సమాజసేవలో మరింత బాద్యతగా పనిచేసి ఎక్కువ మంది అభాగ్యులకు ఆశ్రయం కల్పిస్తానని తెలిపారు.

పాడి రైతులకు బోనస్

ప్రజాశక్తి-బిట్రగుంట

కావలి, మద్దూరుపాడు, సంగం పాల సేకరణ కేంద్రం కింద పనిచేస్తున్న బోగోలు మండలం సిద్ధనపాలెం చెందిన 68 మంది పాడి రైతులకు రూ.2,75,721 బోనస్‌ను సంగం డెయిరీ, జిల్లా మేనేజర్ వినోద్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగ డెయిరీ చైర్మన్, పొన్నూరు నియోజకవర్గ ఎంఎల్ఎ ధూళిపాక నరేంద్ర కుమార్ ఎల్లవేళలా పాడి రైతుల సంక్షేమ అభివద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మద్దూరుపాడు బిఎంసి ఇన్‌ఛార్జ్ శ్రీనివాసులు సబ్సిడీలో రైతులకు అందిస్తున్న పశుదాన, వరి, గడ్డి విత్తనాలు, పశు బీమా గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో డెయిరీ సూపర్‌వైజర్ వెంకయ్య, సిద్ధనపాలెం పాలసేకరణ కార్యదర్శి పి.సీనయ్య, పాడి రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో ఆ సంస్థ ద్వారా డాక్టర్ బి.రాజేంద్ర ప్రసాద్ - రాధ, డాక్టర్ బి.సతీష్ - డాక్టర్ పి.ఉషారాణి, డాక్టర్ కె.ఆనంద్ కుమార్ - డాక్టర్ టి.మాధవీ లత, డాక్టర్ పార్ధసారధి రాజు - డాక్టర్ ఉషారాణి, డాక్టర్ జాహ్నవి, డాక్టర్ సుబ్బారెడ్డి - డాక్టర్ పి.పద్మజ, ఎం.నితిన్ కుమార్ - నిఖిల, పచ్చిపులుసు వేదవ్యాస్‌లు దత్తత తీసుకున్న కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం వారి పిల్లల మీద ప్రతినెలా పోస్టాఫీసులో రూ.1000 జమ చేస్తున్న పాస్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సీనియర్ సభ్యులు ఎంవిఎన్ ప్రసాదరావు, షేక్ ఖాదర్ బాషా, నేలటూరి శివప్రసాద్ రెడ్డి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. పిల్లలు ఎంతో చక్కగా చదువుకోవాలని తెలిపారు. సహాయం అందజేస్తున్న దాతలకు, తల్లిదండ్రులకు, సంస్థకు మంచిపేరు తీసుకొనిరావాలని కోరారు.

రేషన్ డీలర్లకు మెషిన్లు అందజేత

ప్రజాశక్తి-కావలి

స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి వారికార్యాలయం, మీటింగ్ హాల్‌లో శనివారం కావలి డివిజన్లోని కావలి, బోగోలు, దగదర్తి, అల్లూరు, జలదంకి, కలిగిరి మొత్తం 6మండలాలకు సంబంధించి 283 డీలర్స్‌కు గాను ఈపోస్ మెషిన్‌లను మార్పిడి చేసే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్, కార్యాలయం నుండి కావలి డివిజన్ అసిస్టెంట్ సివిల్ సప్లయస్, ఆఫీసర్ - జె.రవి, సి.ఎస్.డి.టి-ఎం.విజయమ్మ, విషన్ టెక్ టెక్నికల్ వెంకట్ పాల్గొన్నారు.

కార్మికుల కోసం సిఐటియు పోరాటం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

దేశంలోని అన్ని రంగాల కార్మికుల హక్కుల కోసం సిఐటియు పోరాటం చేస్తుందని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ఎఎస్‌పేటలో శనివారం సిఐటియు మండల మహాసభను షేక్.గయాజ్ ఆధ్వర్యంలో సిహెచ్. ఓంకార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా సిఐటియు నాయకులు కొండమూరి హజరత్తయ్య, గంటా లక్ష్మీపతి మాట్లాడుతూ అలుపెరగని పోరాటయోధుడు సిపిఎం అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా కాసేపు మౌనం పాటించారు. దేశవ్యాప్తంగా యావత్ కార్మిక వర్గాన్ని ఐక్య పరచడం సిఐటియు ఆశయమని, కార్మిక వర్గ ఐక్యతతో పెట్టుబడిదారీ విధానాన్ని కూల్చి కార్మిక రాజ్యాన్ని స్థాపించడం సిఐటియు లక్ష్యం అని తెలిపారు. ఇటీవల ఎఎస్‌పేటలో నూతనంగా దర్గాలో పని చేస్తున్న కార్మికులు సిఐటియులో చేరడం ద్వారా సుమారు రూ.1000 నుంచి రూ.2వేల వరకు జీతాలు పెంచడం

ఎన్నికైన నూతన కమిటీ

గర్వించదగ్గ విషయమని తెలిపారు. అదేవిధంగా చేనేత కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, బీడీ కార్మికులు, అదేవిధంగా అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికులను మన యూనియన్‌లో చేర్చుకుంటూ, సిఐటియును నలు దిశలలో వ్యాప్తి చెందడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో అధికారంలో ఉన్న వైసిపి పార్టీ ఏర్పాటు చేసిన ఆదాని మీటర్లను ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం అధికారంలో లేనప్పుడు ఆదానీ స్మార్ట్ మీటర్లను రోడ్లమీద పగలగొట్టాలని, పలు ప్రాంతాలలో స్మార్ట్ మీటర్లను పగలగొట్టి కేసులు సైతం పెట్టుకుని స్థాయికి వచ్చిన సంగతి తెలిసిన విషయమే కానీ అదే కూటమి ప్రభుత్వం ఇప్పుడు గద్దెనెక్కిన తర్వాత ప్రతి ఇంటికి కూడా అదే మీటర్లను బిగిస్తూ ఉండడం, గత ప్రభుత్వం చేసే తప్పిదాన్ని మళ్లీ కూటమి ప్రభుత్వం చేయటం విడ్డూరంగా ఉందన్నారు. ఒక్కొక్క ఇంటికి బిగించే స్మార్ట్ మీటరు సుమారు ఒక్కొక్క కుటుంబం మీద రూ.10 నుంచి రూ.12వేలు వివిధ రకాల బిల్లుల రూపంలో ప్రజలపై భారం మోపేందుకు చూస్తుందని తెలిపారు. ఆ స్మార్ట్ మీటరు చెడిపోయిన ఎడల, అవి బాగు చేసేందుకు కూడా అదనీ ఏర్పాటు చేసుకున్న సిబ్బంది ద్వారానే వాటిని సరి చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అనంతరం ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అందులో మండల కన్వీనర్‌గా షేక్.గయాజ్‌ను, కో కన్వీనర్‌గా సిహెచ్. ఓంకార్, ట్రెజరర్‌గా కె ఎలిజమ్మ, సభ్యులుగా ఎన్‌డి. సాజిద్, జి రమణమ్మ, సిహెచ్. రుతమ్మ, షేక్.ఖాదర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు, ఆశ వాలంటీర్లు, విద్యుత్ ఉద్యోగులు, నూతనంగా ఏర్పాటు చేసుకున్న దర్గా యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి నివాళులు

ప్రజాశక్తి-మర్రిపాడు



సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ గౌస్ అధ్యక్షత నిర్వహించారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మూలి వెంగయ్య, సిపిఎం మండల కార్యదర్శి సయ్యద్ రహంతుల్లా మండల కమిటీ సభ్యులు సుధాకర్, ఇమామ్ ఖాసీం ఖాజా హుస్సేన్, సిఐటియు మండల కార్యదర్శి బత్తల రత్నయ్య, మహిళా సంఘం నాయకురాలు మూలి ప్రమీల, కమిటీ సభ్యులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టడీ సర్కిల్‌లో మూలి వెంగయ్య మాట్లాడుతూ సీతారాం ఏచూరి 1974లో ఎస్ఎఫ్ఐలో చేరి అంచెలంచెలుగా ఎదిగారని, కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో సభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. దేశానికి మతోన్మాద బిజెపి ముప్పు పొంచి ఉందని తొలినాళ్లలోనే అంచనా వేసిన అపరమేధావి ఏచూరి అని కొనియాడారు. దేశానికి దిక్సూచి మార్క్సిజం మాత్రమేనని ఉద్ఘాటించారని, పెట్టుబడిదారీ విధానానికి ప్రత్యామ్నాయంగా సోషలిజం స్థాపనకు పాటుపడ్డారన్నారు. ప్రపంచంలో కమ్యూనిస్టు పార్టీలు ఎన్ని ఉన్నా మానవాళి విముక్తి మాత్రం మార్క్సిజం ద్వారానే సాధ్యమవుతుందని ఆనాడే సీతారాం ఏచూరి చెప్పారన్నారు. 1992లో ప్రపంచ దేశాల్లోని కమ్యూనిస్టు పార్టీలను ఒకే వేదిక పైకి తెచ్చి మార్క్సిజమే అజేయమైనదని చెప్పిన అపర మేధావి ఏచూరి ఉద్ఘాటించారు. కార్యక్రమంలో నాయకులు బొల్లావుల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి

111 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి-కావలి

కావలి మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక న్యాయస్థాన భవనాల ఆవరణంలో జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో 111కేసులను పరిష్కరించారు. రూ.43,34,500 నగదుకు సంబంధించిన వ్యాజ్యాల నుపరిష్కరించారు. ఈ లోక్‌అదాలత్‌కు ముఖ్య అతిథిగా లోక్ అదాలత్ చైర్మన్, (సీనియర్ డివిజన్) సివిల్ జడ్జి ఎ.గీతా వాణి హాజరై, కోర్టులో పెండింగ్‌లో వున్న కేసులు, కుటుంబ వివాద కేసులు, బ్యాంకు బకాయి కేసులు, సివిల్, క్రిమినల్, చెక్‌బౌన్స్ కేసులు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అలాగే ఈ అదాలత్, మీడియేషన్ ద్వారా చేసుకొంటే ఖర్చు, సమయం, ఆదా అవుతుందని, పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలు లోక్ అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. అలాగే ఈ లోక్ అదాలత్‌లో ప్రిన్సిపల్ (జూనియర్ డివిజన్) సివిల్ జడ్జి ఇ.సుధాకర్ కూడా పాల్గొని సుమారు 111 సివిల్, క్రిమినల్, చెక్కుబౌన్స్, బ్యాంకు, బి.ఎస్.ఎన్.ఎల్. కేసులు సుమారు రూ.43,34,500 నగదును కూడా పరిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేన్ అధ్యక్షుడు కె.చక్రపాణి, కార్యదర్శి ఎన్.రుషికుమార్, మెంబర్లుగా ఐ.సాయిప్రసాద్, జె.శ్రీదేవి, సభ్యులు, ఎం.మాలకొండారెడ్డి, న్యాయవాదులు ఎస్.ఎక్స్. కెనడీ, జగన్‌మోహన్ రావు, పి.ప్రసాద్, బాబురావు, కె.బాలాజీ, ఆర్.ప్రసన్న కుమార్, జయలక్ష్మి, జి.మనోరమ, జూనియర్ న్యాయవాదులు పోలీసులు, వివిధ బ్యాంకుల వారు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

కోలగట్ల గ్రామస్తులకు సూచనలిస్తున్న పంచాయతీ కార్యదర్శి ఫణీంద్రరెడ్డి

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-సంగం

సోమశిల గేట్లు ఆదివారం ఎత్తుతున్న నేపథ్యంలో మండలంలోని వీర్ల గుడిపాడు, కోలగట్ల, పడమటిపాలెం, జెండాదిబ్బ, అన్నారెడ్డిపాలెం, సిద్ధిపురం, మక్తాపురం, వెంగారెడ్డిపాలెం గ్రామాలలోని ప్రజలను అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఒ తెలియజేశారు. సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల్లో దండోరా వేయించాలని, పంచాయతీలో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు

కార్మికులను వీధులు పాలు చేసే నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరికుంటపాడులో శనివారం సిఐటియు మండల మూడవ మహాసభను నిర్వహించారు. మహాసభకు అధ్యక్షులుగా వై.రమణారెడ్డి, కె.రజియా వ్యవహరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, కార్మికులను వీధులు పాలు చేస్తూ, కార్పొరేట్లకు ప్రయోజనాలు పొందేవిధంగా, చట్టాలను మారుస్తున్నాయన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో కార్మికులు పెద్ద ఎత్తున పోరాడి, ప్రభుత్వం మెడలు వంచాలని పిలుపునిచ్చారు. స్కీమ్ వర్కర్లకు, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పోరాటం చేస్తుంటే, ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, ప్రజలను విస్మరించి పరిపాలన సాగించడం సరైనది కాదన్నారు. సిఐటియు అఖిలభారత మహాసభలు, డిసెంబర్ 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్నాయని, అందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలపై, చర్చించి, ఒక ప్లాను రూపొందించి పోరాటాలను తీవ్రతరం చేస్తారని, ఆయన ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ మహాసభలో అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, మిడ్డే మీల్స్ కార్మికులు, పేపర్లు, ఎలక్ట్రికల్ వర్కర్లు, కార్మికులు, స్కూల్ వాచ్‌మెన్‌లు, భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్కీం వర్కర్లను, ప్రభుత్వ

ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీ

ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని మహాసభ తీర్మానించింది. ఈ మహాసభలో సిఐటియు మండల కార్యదర్శి మట్టే హరినారాయణ కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాలను వివరించారు. ఈ సభలో రైతుసంఘం జిల్లా నాయకులు కాకు వెంకటయ్య, సామాజిక ఉద్యమ నేత, చంచల ఓబయ్య, ఆశా వర్కర్, వజ్రమ్మ, ఎలక్ట్రికల్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, అంగన్‌వాడీ ప్రాజెక్టు లీడర్ ఎస్‌కె రజియా, స్వీపర్ల సంఘం నాయకులు జి.ఏసు, తదితరులు ప్రసంగించారు. అనంతర 15 మందితో మండల సిఐటియు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎం.హరినారాయణ, మండల సమన్వయ కమిటీ కన్వీనర్, వై.రమణారెడ్డి కోకన్వీనర్‌గా మహాసభ ఎన్నుకుంది. సభ్యులుగా జి.ఏసు, జీ వజ్రమ్మ, ఎస్‌కె.రజియా, ఎస్‌కె బి బి, నిర్మలమ్మ, జి ఆరోగ్యం, వై చెన్నకేశవులు, రమణమ్మ ఎన్.నీరజ కుమార్, జి కళావతి, నాగ సుధా, కృష్ణయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వెంకటేశ్వర్లకు డాక్టరేట్

ప్రజాశక్తి-నెల్లూరు

ఢిల్లీలోని భారతదేశపు ప్రథమ ఫార్మసీ యూనివర్శిటీ నుంచి పొదలకూరు మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన గార్ల వెంకటస్వామి కుమారుడు గార్ల వెంకటేశ్వర్లు డాక్టరేట్ పట్టాను పొందారు. 'ఫైటో కెమికల్ ఇన్వెస్టిగేషన్ అండ్ యాంటి కేన్సర్ పొటెన్షియల్ ఆఫ్ ది సెలెక్టెడ్ మెడిసినల్ ప్లాంట్స్ ఆఫ్ శేషాచలం హిల్స్ ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై ఆయన పరిశోధన చేశారు. ఈ మేరకు డాక్టర్ రమేష్ బోండ్ల సమక్షంలో యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రవిచంద్రన్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను పొందారు.

జిల్లా టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

పులివర్తి రాఘవయ్య నాయుడు, వెంకట సుబ్బమ్మ మెమోరియల్ జిల్లాస్థాయి టెన్నిస్ టోర్నమెంట్స్ శనివారం కావలి జవహర్ భారతి క్రీడా మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్. బెజవాడ రవికుమార్ ల చేతులమీదుగా ఈ పోటీలు ప్రారంభించారు. జిల్లా టెన్నిస్ డబల్స్ టోర్నమెంట్‌లో తిరుమల/సాయితేజా రెడ్డి జట్టు మీద డాక్టర్ నరేంద్ర / డాక్టర్ నరేంద్ర జట్టు (2-0)6-2 ,6-7 (5-7), 6-2 స్కోర్‌తో గెలుపొందారు. మణి/జగదీశ్ జట్టుపై హేమంత్ / అరుణ్ జట్టు (2-0) 6-1,6-1స్కోర్ తో గెలిచారు. అదే విధంగా ఏడుకొండలు / సాత్విక్ జట్టుపై రాజు / సురేంద్ర (2-0)6-3,6-3 స్కోర్ తో విజయం సాధించారు. రామచంద్రా రెడ్డి / రమణయ్య జట్టుపై లక్ష్మి రెడ్డి / శ్యాం జట్టు (2-0) 62,6-3 స్కోర్‌తో గెలుపొందారు. తర్వాతలిఖిత్ రెడ్డి / గిరి జట్టు పై డాక్టర్ చైతన్య / అవినాష్ జట్టు (2-0)6-4, 6-4స్కోర్‌తో గెలిచారు. శ్రీనివాస్ రెడ్డి / రాంబాబు

టెన్నిస్ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

జట్టుమీద భాస్కర్ / రామకృష్ణల జట్టు (2-0) 7-6(7-5), 6-3స్కోర్‌తో విజయం సాధించారు. కాగా ఈ టోర్నమెంట్ ఆదివారం కూడా కొనసాగుతుందని జవహర్ భారతి డిగ్రీ కళాశాల పి.డి. డాక్టర్ పి.ప్రసాద్ రెడ్డి తెలియజేశారు. ఈ ఉమ్మడి నెల్లూరు జిల్లా టెన్నిస్ డబుల్ టోర్నమెంట్ జవహర్ భారతి క్రీడా ప్రాంగణంలో పులివర్తి రాఘవయ్యనాయుడు, వెంకట సుబ్బమ్మల కుమారులు పులివర్తి భాస్కరరావు, సోదరులు కలిపి నిర్వహిస్తున్నారు. నెల్లూరు జిల్లా క్రీడాకారులు అందరూ పాల్గొన్నారు.

మోటార్ స్టార్టర్లు చోరీ

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని వ్యవసాయ పొలాలలోని పంపుసెట్ల వద్ద జరుగుతున్న వరుస దొంగతనాలతో రైతులు బెంబేలెత్తి పోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ పంపుసెట్ల వద్ద ఉన్న విద్యుత్, సోలార్ స్టార్టర్లు లక్ష్యంగా చేసుకొని గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనాలకు తెగబడుతున్నారు. శుక్రవారం రాత్రి కేతిగుంట గ్రామానికి చెందిన రైతు నిమ్మ చెట్లలో ఉన్న సోలార్ స్టార్టర్‌ను, జాతీయ రహదారి పక్కనే ఉన్న పొలంలో స్టార్టర్‌ను ఎత్తుకెళ్లారు. దాంతో పంటలకు నీరు లేక ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క సోలార్ స్టార్టర్ కొనుగోలు చేయాలంటే రూ.25వేలు వెచ్చించాల్సి ఉందని రైతులు లబోదిబోమంటున్నారు. దాంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

విద్యార్థినులకు టిడిపి నేతల పరామర్శ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు గురుకుల పాఠశాల విద్యార్థులు విష జ్వరాలతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాలతో జిల్లా అధికారులతో కలిసి టిడిపి నాయకులు శనివారం జిల్లా వైద్యశాలలో చికిత్స పొందుతున్న విద్యార్థులను అధికారులతో కలిసి పరామర్శించారు. ఆనం కైవల్యా రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఉచిత పండ్లు పంపిణీ చేశారు. ఈ ఉచిత పండ్ల కార్యక్రమానికి సహకరించిన ఆనం కైవల్యా రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సుజాత అడిషనల్ డిఎంహెచ్ఒ షేక్.ఖాదర్‌వలీ, డాక్టర్ అస్మా, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు



విద్యార్థినిలకు పండ్లు అందజేస్తున్న నాయకులు, అధికారులు

తుమ్మల చంద్రారెడ్డి, కౌన్సిలర్ శివకోటారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, శివారెడ్డి, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలను తొలగిస్తున్న దృశ్యం

ఆటోమొబైల్స్ సభ్యుల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-వింజమూరు

మండలంలోని కూటమి నేతలతో ద వింజమూరు ఆటోమొబైల్స్ డీలర్స్ టెక్నికల్ వర్క్స్ వెల్ఫేర్ అసోసియేషన్, నాయకులు, సభ్యులు, ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వింజమూరులోని విఆర్ ఫంక్షన్ ప్లాజాలో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి, కూటమి నేతలు, టిడిపి మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్, కలిగిరి సొసైటీ చైర్మన్, కదిరి రంగారావు, వింజమూరు సొసైటీ చైర్మన్, చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, వింజమూరు సర్పంచ్, నల్లగొండ్ల సృజన, ఉప సర్పంచ్ గున్నం సుశీల, బిజెపి మండల కన్వీనర్, డేగ మధు యాదవ్, జనసేన మండల కన్వీనర్, బండారు సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు, ఆనంగి రమణయ్య, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ జూపల్లి రాజారావు, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, సీఎం ఖాజావలి, సొసైటీ డైరెక్టర్ గని శ్రీనివాసులు, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్య అతిథులను యూనియన్ నాయకులు, సభ్యులు శాలవాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ, 2012 నుండి ఆటోనగర్ కోసం పోరాటం చేస్తున్నామని, ప్రజా సేవకుడు, మనసున్న మారాజు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ దృష్టికి ఆటోనగర్ ఏర్పాటు చేయాలని తీసుకువెళ్లామన్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకువెళ్లారన్నారు. ప్రజల మనసు గెలిచిన నేతగా ఎంఎల్ఎ కాకర్ల సురేష్ తమకు ఆటోనగర్ ఏర్పాటు చేస్తారని నమ్మకం ఉందన్నారు. స్థానిక నాయకులను గౌరవించుకోవాలని, పలుమార్లు అనుకున్నప్పటికీ వాయిదా పడుతూ వచ్చిందని, ఆ కల నేటితో

మాట్లాడుతున్న యూనియన్ సభ్యులు

నెరవేరిందన్నారు. మీరందరూ కూడా మరో మారు ఆటోనగర్ విషయాన్ని ఎంఎల్ఎ దృష్టికి తీసుకువెళ్లి, త్వరగా పని పూర్తయ్యేలాగా కృషి చేయాలని కోరారు. నాయకుల ఆదేశాల మేరకు నడుచుకుంటామని, మీరు ముందు ఉండి తమను నడిపించాలని యూనియన్ నాయకులు కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చేబ్రోలు వసంతరావు, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, భోజనపు ఆనంద్, యూత్ నాయకులు దుద్దుగుంట శ్రీనివాసులు, మల్లి నేని పవన్, యూనియన్ నాయకులు, గంద్ర సీతారాంరెడ్డి, అంకినపల్లి రఘురాంరెడ్డి, గువ్వల రవీంద్రారెడ్డి, ఉద్ద గిరి శ్రీనివాసులు, బాల బ్రహ్మయ్య, చావా మహేంద్ర, వెంకటరామిరెడ్డి, టు వీలర్ యూనియన్ అధ్యక్షులు షేక్.రఫీ, దాసరి ప్రసాద్, మదన్మోహన్, ప్రభాకర్, ప్రసాద్, మస్తాన్ రెడ్డి, రమణారెడ్డి, షేక్ రఫీ, ఈసీ మెంబర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు జరిగేనా..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ పాలకవర్గం, అధికారులు ఏకపక్ష నిర్ణయాల కారణంగా ముంబాయి జాతీయ రహదారి ఇరువైపులా ఉన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలో రోడ్ల మార్జిన్లను సైతం ఆక్రమించుకొని దర్జాగా వ్యాపారాలు చేసుకుంటున్న వారు స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగించుకొని పట్టణాభివృద్ధికి సహకరించాలని నగర పంచాయతీ అధికారులు గత రెండు నెలలుగా విజ్ఞప్తులు చేస్తున్నారు. ఈ క్రమంలో 4వ తేదీ ఆక్రమణలను తొలగించుకునేందుకు చివరి తేదీగా నగర పంచాయతీ కమిషనర్ బాలకృష్ణ తెలిపారు. దానిని దృష్టిలో ఉంచుకొని పలువురు వ్యాపారులు ఆక్రమణలను తొలగించేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు 9వ తేదీ నగర పంచాయతీ కార్యాలయంలో కౌన్సిలర్ సమావేశ నిర్వహించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాలువ పూడికతీత పనులకు రూ.10 లక్షల నిధులను మంజూరు చేశారు. రెండు రోజుల్లోగా ఎవరికి వారు ఆక్రమణలను తొలగించకపోతే జెసిబి యంత్రాల ద్వారా నిర్దాక్ష్యణ్ణంగా ఆక్రమణలను కూల దోస్తామని నగర పంచాయతీ అధికారులు హెచ్చరించడంతో కంగారుపడ్డ వ్యాపారులు తమ ఆక్రమణలను తొలగించారు. ఒకరిద్దరు అధికార పార్టీ నాయకులు తమ దుకాణాల ముందు ఆక్రమణలను తొలగించలేదు. దానికి తోడు నగర పంచాయతీ అధికారులు మరో 4 రోజులు ఆక్రమణల తొలగింపు గడువు వ్యాపారులలో సందిగ్ధత నెలకొంది. కాలువల పూడికతీత నెపంతో ప్రారంభమైన ఆక్రమణల తొలగింపు వ్యవహారంపై బహిరంగంగా పలు విమర్శలు వస్తున్నాయి. తొలగింపు నేపథ్యంతో మరేదైనా ఆశిస్తున్నారేమోనని వ్యాపారులు చర్చించుకుంటున్నారు. రెండేళ్ల క్రితం అప్పటి ఎంఎల్ఎ నగర పంచాయతీ పాలకవర్గం నియంతృత్వ వైఖరితో చేపట్టిన చెన్నూరు రోడ్డు ఆక్రమణల వ్యవహారం అప్పటి ఎంఎల్ఎ ఓటమికి ఓ కారణమైనట్లు స్థానికులు అభిప్రాయపడుతున్నారు. గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత ఎంఎల్ఎకు చెడ్డ పేరు రాకుండా ఆక్రమణల తొలగింపులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. వర్షాలు ప్రారంభం కావడంతో వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటు త్వరగా పనులు చేపట్టాలని కోరుకుంటున్నారు. తమ ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని కాలువ పూడికతీతకు త్వరగా పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని వ్యాపారులు కోరుకుంటున్నారు.

కంపచెట్లు తొలగింపు..

ప్రజాశక్తి-ముత్తుకూరు

సిపిఎం పోరాటంతో ప్రభుత్వ శాఖల అధికారులు పనులు చేశారు. ఈనెల 8వ తేదీన ప్రజా విజ్ఞప్తుల దినం కార్యక్రమంలో పిడతా పోలూరు పంచాయతీ పరిధి సీతారెడ్డి తోపు- సోవిందమ్మ పాలెం మధ్యలో కట్రాయి కట్ట చెరువు రోడ్డుపై ప్రమాదాలకు నిలయంగా పిచ్చి చెట్లు ఉన్నాయని వాటిని వెంటనే తొలగించి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం నాయకులు ప్రభుత్వం అధికారులకు వినతి పత్రం ఇవ్వగా అధికారులు స్పందించారు. చెరువు కట్టపై రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి పిచ్చి చెట్లను యుద్ధ ప్రాతిపదికన తొలగించారు. తొలగింపు పనులు శనివారం నాటికి పూర్తి కావడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులకు సిపిఎం పార్టీ మండల కమిటీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పార్టీ కార్యదర్శి గడ్డం అంకయ్య తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పట్ల నిరంతర పోరాటం చేస్తూ ఉంటామన్నారు.

నేడు సిఐటియు మండల మహాసభ

ప్రజాశక్తి-ముత్తుకూరు: మండల కేంద్రంలోని శ్రామిక భవనంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ముత్తుకూరు మండలం సిఐటియు 5వ మహాసభ జరుగుతుందని కృష్ణపట్నం పారిశ్రామిక క్లస్టర్ అధ్యక్షులు గడ్డం అంకయ్య శనివారం తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా నాయకులు విచ్చేస్తున్నట్లు పేర్కొన్నారు. అంగన్‌వాడీ, ఆశా , మధ్యాహ్నం భోజనం పథకం, భవన నిర్మాణ, ఆటో, వీఆర్‌ఏ, పంచాయతీ వర్కర్స్, రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు, కృష్ణపట్నం పోర్టు , థర్మల్ విద్యుత్ కేంద్రాలు, ఆయిల్ ఉత్పత్తి కర్మాగా రాలు, లారీ రవాణా విభాగాలకు సంబంధిం చిన కార్మికులు పాల్గొంటారని క్లస్టర్ అధ్యక్షులు ఈ సందర్భంగా తెలిపారు. కార్మికుల సమస్యలపై క్షేత్రస్థాయిలో చర్చిస్తూ మండల సభ జరుగుతుందని తెలిపారు.

మాకు న్యాయం చేయండి సారూ..

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: తమకు న్యాయం చేయాలని కోటమిట్ట, జెండావీధి ప్రాంతంలో నివాసముంటున్న హర్షియా కోరారు. స్థానిక జర్నలిస్టు భవన్ ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సుమారు గత పది సంవత్సరాల క్రితం తనకు చెన్నై కు చెందిన, తన భర్త రసూల్ తో వివాహమైందని తెలిపారు. సుమారు రూ.7 లక్షల కట్నం, 20 సవర్లు బంగారం, తన పెళ్లికి కట్నం రూపంలో తమ తల్లిదండ్రులు ఇచ్చారని తెలిపారు. అదనపు కట్నం కోసం, తమ అత్తమామలతో కలిసి తన భర్త రసూల్ బాషా తనపై వేధింపులు చేయడం అధికమ య్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. వేధింపులు తట్టుకోలేక తాను నెల్లూరు చిన్నబజార్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ వేధింపులు కొనసాగుతూనే ఉన్నాయని, అధికారులు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరారు. ఈ

ఎంఎల్‌ఏ సోమిరెడ్డిపై కాకాణి ఫైర్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సర్వేపల్లి నియోజకవర్గాన్ని దోచుకోవడం మినహా ఎమ్మె ల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆయన తనయుడు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అసలు పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఫైర్ అయ్యారు. మండలంలోని వరిగొండ ఎంపీటీసీ సభ్యులు కోట శేఖర్ రెడ్డి అత్తగారు మరణించడంతో శనివారం గోవర్ధ న్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సంద ర్భంగా కాకాణి మాట్లాడారు. సోమిరెడ్డి, ఆయన కుమారుడు రాజగో పాల్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. సర్వేపల్లిలో సోమిరెడ్డి ఆయన కొడుకు రాజగోపాల్ రెడ్డిలు అవినీతి, అక్రమాల కు కేరాఫ్ గా మారారాని ఎద్దేవా చేశారు. మళ్లీ అవకా శం వస్తుందో రాదో అనే దురుద్దేశంతో తండ్రి, కుమారు లు నియోజకవర్గాన్ని నిలువునా దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రజా సమస్యల సంక్షేమం, నియోజకవర్గం అభివృద్ధి గురించి వారు ఏమాత్రమూ పట్టించుకో వడం లేదన్నారు. నియోజక వర్గాన్ని ఏమేర దోచుకుతిం దామా అన్న ఆలోచన తప్ప, గ్రామాల అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలేశారని దుయ్యబట్టా రు. సోమిరెడ్డి మాట చెల్లుబాటు కాకపోవడంతో, తన అవినీతి సంపాదనకు అడ్డుకట్ట పడుతుందననే అక్కస్సుతో ఏపీ జెన్కో పై దాడి చేయించారని ఆయన ఆరో పించారు. ఈ ఘటన అత్యంత దారుణంమని వ్యాఖ్యానించారు. సోమిరెడ్డి సర్వేపల్లిలో గ్రావెల్, మట్టి, ఇసుక బూడిద దోపిడీ చేస్తూ అవినీతి, అక్రమాల కు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇకపోతే సోమి రెడ్డి కొడుకు రాజగోపాల్ రెడ్డి లేఅవుట్ల యజమానులను బెదిరించి, డబ్బులు వసూలు చేస్తూ, సర్వేపల్లి చరిత్రలో ఎన్నడూలేని విధంగా వసూళ్లకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. సోమిరెడ్డికి దమ్ము, ధైర్యం ఉంటే సర్వేపల్లిలో జరిగిన అక్రమ గ్రావెల్, మట్టి, ఇసుక, తవ్వకా లపై అనుమతులు చూపించాలని సవాల్ విసి రారు. మీడియా సమక్షంలోనే సోమిరెడ్డి అక్రమ తవ్వకా లు, ఆపై చెత్తాచెదారాలతో పూడ్చివేయడం లాంటి చ ర్యల గురించి, క్షేత్రస్థాయిలో పర్యటించి కుటుంబ అవినీతిని రుజువు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. సోమిరెడ్డికి నీతి, నిజాయతీ ఉంటే మీడియా ముందు పేర్కొన్నట్లు తవ్వకాలు అన్ని అక్రమం కాదు, స క్రమమేనని అనుమతులు చూపెట్టాలని డిమాం డ్ చేశారు. రైతులు గిట్టుబాటు ధర లేక నష్టపోతూ, తీ వ్ర ఇబ్బందులు పడుతుంటే, సోమిరెడ్డి ఏమాత్రం పట్టిం చుకోకుండా, అవినీతి సంపాదనపై దష్టి పెట్టడం దుర్మార్గమని కాకాణి తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమం త్రిగా ఉన్న సమయంలో నెల్లూరు జిల్లాలో పుట్టి (850 కే జీలు) ధాన్యం 22 వేల నుండి 24 వేల రూపాయల వర కు పలికితే, అప్పటి ధరలో సగం ధర కూడా నేటి కూట మి ప్రభుత్వంలో పలకడం లేదన్నారు. రైతులు ధాన్యా న్ని తీవ్ర నష్టాలకు తెగనమ్ము కుంటున్నారని గోవర్ధన్ రె డ్డి ఆవేధన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి వేలకోట్ల రూపాయలు వెచ్చించి, రైతు భరోసా కేంద్రాలతో పాటు, అనేక వ్యవస్థలను ఏర్పాటు చేస్తే చంద్రబాబు వాటిన న్నింటీని నుండి నిర్వీర్యం చేశారని కాకాణి ఆగ్రహం వ్య క్తం చేశారు. ఎంపీటీసీ కోట శేఖర్ రెడ్డి కుటుం బ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు చిల్లకూ రు సుధీర్ రెడ్డి, ఉప్పల శంకరయ్య గౌడ్, చిల్లకూరు ప్రవీ ణ్ కుమార్ రెడ్డి, జ్వాలాముఖి ఆలయం మాజీ చైర్మన్ కోసూరు రవీంద్రయ్య, గండవరపు శ్యామలమ్మ, గండవ రపు వెంకటరమణా రెడ్డి చింతం రెడ్డి దశరదరామిరెడ్డి, నెల్లిపూడి సురేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు మండలం, గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ప్రథమ బీటి విద్యార్థులకు యూనివర్శల్ హ్యూమన్ వాల్యూస్, వ్యక్తిత్వ వికానంపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ మనస్తత్వ శాస్త్రజ్ఞులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు జి. కోదండరామయ్య మాట్లాడుతూ విద్యార్థులు తమపై తాము నమ్మకం ఉంచి ఆత్మ విశ్వాసంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. చదువు పట్ల ఆసక్తి, అభిరుచి పెంపొందించుకున్నప్పుడే చక్కని ఏకాగ్రత ద్వారా అద్భుత విజయాలు సొంతం అవుతాయన్నారు. దీనిని దష్టిలో పెట్టుకుని విద్యార్థులు తమ ఆలోచనలను శ్రద్ధను కేవలం చదువుపైనే కేంద్రీకరించాలన్నారు. దీంతో పాటు మానవతా విలువలను పెంపొందించుకుని చక్కని నడవడికను అలవరుచుకోవాలన్నారు. ముఖ్యంగా నిజాయితీతో కూడిన జీవన విధానాన్ని కుటుంబ విలువలను సామాజిక స్పృహను బాధ్యతను తప్పక కలిగి ఉందాలన్నారు. ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించాలనే పట్టుదల విద్యార్థిలో ఉన్నప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రావణ్ కుమార్రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో గత 20 రోజులుగా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఇండక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించి వారిలో దాగి ఉన్న అనేక నైపుణ్యాలను వెలికితీసేలా చొరవ తీసుకుంటున్నామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్టీఅండ్ హెచ్ విభాగాధిపతి డాక్టర్ పీఎం కిషోర్, అరడమిక్ డీన్, పి. బాబు, విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు. ఈ సందర్భంగా కోదండరామయ్యను కళాశాల ఆధ్వర్యంలో శాలువా, మెమెంటోతో సత్కరించి సన్మానం చేశారు.

స్మార్ట్ కార్డులుంటేనే రేషనా..

- అయోమయంలో ప్రజలు
- అవగాహన కల్పించి స్మార్ట్‌కార్డులను అందించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

స్మార్ట్ కార్డులు ఉంటేనే రేషన్ ఇస్తారా లేక లేదా ప్రభుత్వం అందిస్తున్న ఉచిత స్మార్ట్‌రేషన్ కార్డులు ఎక్కడున్నాయో తెలియక లబ్ధిదారులు అయోమయంలో పడి నూతన స్మార్ట్ కార్డు కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అత్యంత చేరువ చేసేందుకు దొంగ రేషన్ బియ్యం నిర్మూలన చేసేందుకు ఓ కొత్త న్యూ స్మార్ట్ కార్డులు ప్రజల పంపిణీకి సిద్ధం చేసింది. అధికారుల నిర్లక్ష్యం పాలకుల పర్యవేక్షణ లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వ ఉచితంగా అందజేస్తున్న స్మార్ట్‌కార్డులు అందక లబ్ధిదారులు అయోమయంలో పడి ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రతి ఇంటికి చేరేలా ఈ స్మార్ట్ కార్డులను తీసుకువచ్చిందని కానీ

అవి ఏ సచివాలయంలో కలిశాయో తెలియక వారు అందజేస్తారో తెలియక వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు ఇంటిదగ్గర పడిగాపులు కాస్తున్నారు. సంబంధిత అధికారులు మాత్రం ప్రతి లబ్ధిదారులకు గత నెలలో రేషన్ తీసుకొంటే వారందరికీ ప్రభుత్వ అందజేస్తున్న స్మార్ట్ కార్డులు వచ్చాయని వారి ఇంటి దగ్గరికి సచివాలయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది రేషన్ డీలర్ వచ్చి ఇస్తారని మాట మాత్రం స్పష్టంగా చెబుతున్నారు కానీ ఇంతవరకు ప్రభుత్వం అందజేస్తున్న స్మార్ట్ కార్డులు అందక చాలామంది లబ్ధిదారులు ఆయోమయంతో ఇంటిదగ్గర ఎదురు చూస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాలకులు వృద్ధులు ఒంటరి మహిళలు ఇంటికే పరిమితమైన వారిని దష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి ఇంటికి స్మార్ట్ కార్డులు పంపిణీ అందజేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి చైతన్య

లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం

ప్రజాశక్తి-కోవూరు: పెండింగ్ కేసుల పరిష్కారానికి కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన కాలాన్ని వృథా చేసుకోకుండా లోక్ అదాలత్ ద్వారా అటువంటి కేసులకు పూర్తిస్థాయిలో పరిష్కారం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి పి. చైతన్య అన్నారు. కోవూరులోని కోర్టు ప్రాంణంలో శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ లోక్ అదాలత్పై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని సత్వర న్యాయం పొందాలన్నారు. ఈ లోక్ అదాలత్లో పరిష్కారం అయ్యే కేసులన్నింటికీ పూర్తిస్థాయిలో చట్టభద్రత కూడా ఉంటుందన్నారు పెండింగ్ కేసుల పరిష్కారానికి కోర్టు చుట్టూ తిరుగుతూ కక్షిదారులు విలువైన కాలాన్ని వథా చేసుకోకుండా రాజీకి వీలు వడే కేసులను లోక్ అదాలత్లో సులువుగా పరిష్కరించుకోవచ్చని అన్నారు. ప్రజలందరూ లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకుని రాజీ పడాల్సిన చిన్న చిన్న నేరాలను, బ్యాంక్ లోన్లను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఫస్ట్ ఆడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, కోపూరు లోక్ ఆదాలత్ ఏజేఎంఎల్సీ. కోర్టు ఇన్చార్జి జడ్జి పి. భరద్వాజ్, కోవూరు స్పెషల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ ఐ. కష్ణయ్య, లోక్ ఆదాలత్ సభ్యులు వి. రాంబాబు, పి. వీరేంద్ర, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాదులు, బ్యాంక్ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, కోర్టు సిబ్బంది, తదితరులు ఉన్నారు.

అభివృద్ధి చెందుతున్న మహిళలను గుర్తించాలి

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్: మెప్మాలో ఆర్పీలు పొదుపు సంఘాల మహిళలు చేపట్టే జీవనోపాధీలు పారదర్శకతతో ఉండాలని మెప్మా పీడీ బి. లీలారాణి కోరారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఆర్పీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ బీ లీలారాణి మాట్లాడుతూ పట్టణంలోని మహిళలు చేపడుతున్నటు వంటి ప్రతి జీవనోపాధి జాగ్రత్తగా వారి ఫొటోలు, వీడియోలను ఆన్లైన్లో పొందుపరచాలన్నారు. ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి ఒక్క పారిశ్రామికవేత్తను తయారు చేసే దాంట్లో భాగంగా మెప్మా పొదుపు రుణాల ద్వారా లబ్ధి పొంది అభివృద్ధి చెందుతున్నటువంటి మహిళలను గుర్తించాలన్నారు. వారికి తగిన ప్రోత్సాహకం కల్పించుటలో భాగంగా ప్రేరణ సఖి 200 లో మహిళలు చేపట్టేటువంటి కార్యక్రమాలను వారి ఫొటోలు, వీడియోలను ఆన్లైన్లో పొందు పరచాలన్నారు. ఈ ప్రాసెస్ ఎలా చేయాలో వారికి పిపిటి ద్వారా తెలియజేశారు. 30 సంవత్సరాలు దాటిన మహిళలందరికీ త్వరలో హెల్త్ చెకప్ లు చేయించి వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయాన్ని ప్రతి సంఘ సమైక్యలలో చర్చించి వారికి అవగాహన కల్పించాలని ఆర్పీలకు తెలిపారు. కార్యక్రమంలో ఐబి అంకయ్య, టీ. ఈ. సుధాకర్, సిఎంఎం కవిత, జరీనా, సి ఓ లు ఆర్పీలు పాల్గొన్నారు.

జిల్లా ఫుట్‌బాల్ జట్టుకు జేబీఆర్ విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-కోవూరు: కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి మాధవ్ నెల్లూరులో జరిగిన అండర్ -14 ఫుట్‌బాల్ పోటీలో జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయుడు పి. శ్రీహరి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థి మాధవ్ జిల్లా ఫుట్బాల్ జట్టుకు ఎంపిక కావడం తమ పాఠశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారన్నారు. ఇందుకు సహకరించిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సురేష్, పీఈటీ సాయితేజలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.